# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## జాతీయ వార్తలు

తేదీ: 11.06.2024 సమయం:19:05 గంటలు

### ముఖ్యాంశాలు

1. కొత్తగా నియమితులైన పలువురు మంత్రులు ఈ రోజు తమ మంత్రిత్వ శాఖల బాధ్యతలు చేపట్టారు.
2. జమ్ము కాశ్మీర్ లో బస్సుపై ఉగ్రవాద దాడికి బాధ్యులైన వారిని పట్టుకునేందుకు భద్రత దళాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.
3. మలావిలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆ దేశ ఉపాధ్యక్షుడు మరణించారు.
4. ICC T20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలో ఈ రాత్రి 8 గంటలకు పాకిస్థాన్, కెనడాతో తలపడుతుంది.

**NDA CHARGES :** NDA ప్రభుత్వంలో కొత్తగా నియమితులైన పలువురు మంత్రులు ఈ రోజు తమ మంత్రిత్వ శాఖల బాధ్యతలు చేపట్టారు. మొన్న సాయంత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సహా 71 మంది కేబినెట్ , సహాయ మంత్రులు రాష్ట్రపత్తి భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. అమిత్ షా , ఈరోజు కేంద్ర హోమ్ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టగా , అన్నపూర్ణ దేవి- మహిళ, శిశు అభివృద్ధి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. శివ్ రాజ్ సింగ్ చౌహాన్ గ్రామీణాభివృద్ధి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ .. గ్రామీణాభివృద్ధి కేంద్ర ప్రభుత్వానికి ప్రాధాన్యత ని, ఆ లక్ష్యం నెరవేర్చేందుకు అనేక పథకాలు అమల్లోకి తెచ్చామని చెప్పారు. ఈ పథకాలు గ్రామీణ భారతదేశంలో విప్లవం తీసుకుని వచ్చి , ముఖచిత్రాన్ని మార్చివేశాయని ఆయన అన్నారు. మహిళా సాధికారత కూడా ప్రభుత్వానికి ఒక ప్రధాన లక్ష్యమని.. లఖ్ పతి దీదీ వంటి పథకాలను అభివృద్ధి ప్రక్రియలో చేరుస్తున్నామనీ

చౌహాన్ చెప్పారు. కేబినెట్ మంత్రి కిరణ్ రిజుజు ఈరోజు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బాధ్యతలు చేపట్టారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఆయన.. సబ్ కా సాత్- సబ్ కా వికాస్ అనే ప్రధానమంత్రి నినాదం తమ మంత్రిత్వ శాఖ పనితీరుకు అత్యంత కీలకమని అన్నారు. అల్పసంఖ్యాక వర్గాల వారిపై దాడులు జరుగుతున్నాయన్న .. ఆరోపణలకు స్పందిస్తూ ఆయన .. ప్రభుత్వం ప్రతి పౌరుడి ని సమానంగా చూస్తుంద ని, సమ్మిళితమైన పద్ధతిలోనే అన్ని పథకాలను ఎప్పుడూ అమలు చేస్తుంద ని చెప్పారు. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ బాధ్యతలు కూడా చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆయన .. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలని ప్రధానమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారని ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తుందని చెప్పారు. తన సంకల్ప పత్రాన్ని ఈరోజే అధికారులకు ఇస్తానని కూడా శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు . హర్దీప్ సింగ్ పూరి - పెట్రోలియం ఖనిజవాయువు మంత్రిత్వ శాఖ బాధ్యతలు చేపట్టగా , గజేంద్ర సింగ్ షకావత్ సాంస్కృతిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన .. వివిధ వేదికలు కార్యక్రమాల ద్వారా తమ మంత్రిత్వ శాఖ భారత్ గురించిన ఒక విశిష్టమైన చిత్రాన్ని రూపొందించిందని , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ , పర్యాటక మంత్రిత్వ శాఖ , వికసిత్ భారత్ ఉద్యమానికి తమ వంతు కృషి అందిస్తాయని ఆయన చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ప్రధానమంత్రి తనకు ఈ శాఖను అప్పగించినందువల్ల పేదల సంక్షేమ కోసం తన కృషి చేస్తానని చెప్పారు. అర్జున్ రామ్ మేక్ వాల్ న్యాయస్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ జితిన్.. ప్రసాద గత పదేళ్లలో ఐటి పరిశ్రమలో అద్భుతమైన పెరుగుదల సాధించామని భారత్ ను భౌగోళిక ఐటి కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జయశంకర్ , ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , రక్షణ మంత్రి రా జ్ నాథ్ సింగ్, రోడ్లు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మొదలైన వారు కూడా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.**(NSD)**

**ANDHRA PRADESH-CHANDRABABU NAIDU**: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో NDA కూటమి నాయకుడిగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు ఎన్నికయ్యారు . తెలుగుదేశం పార్టీ , జనసేన , బీజేపీ శాసనసభ్యులు ఈరోజు విజయవాడలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . జనసేన పార్టీ అధ్యక్షుడు , పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడు పేరును ప్రతిపాదించగా .. ఎన్డీఏ శాసనసభ్యులందరు ఏకగ్రీవంగా మద్దతు పలికారు. మరోపక్క జనసేన శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ ని తమ శాసనసభ పక్షనేతగా ఎన్నుకున్నారు. ఒడిస్సాలో బిజెపి నాయకుడు మోహన్ మాజీ కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేప డుతారు. ఈ సాయంత్రం శాసనసభాపక్ష నేతగా ఆయనను ఎన్నుకున్నారు . పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు రాజీనా థ్ సింగ్, బీజేపీ శాసనసభ్యులతో చర్చలు అనంతరం ఈ విషయం ప్రకటించారు . కొత్త ముఖ్యమంత్రి , మంత్రివర్గ సహచరులు రేపు సాయంత్రం భువనేశ్వర్ లో ప్రమాణ స్వీకారం చేస్తారు . ఒడిశాలో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఓడించిన అనంతరం తొలిసారిగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. సిక్కింలో గవర్నర్ లక్ష్మణ ప్రసాద్ ఆచార్య, రాష్ట్ర శాసనసభలో సంజీత్కర్ ను ఈరోజు ప్రోటెం స్పీక ర్ గా నియమించారు. 11వ సిక్కిం రాష్ట్ర శాసనసభ ప్రారంభ సదస్సుకు ప్రోటెం స్పీకర్ నేతృత్వం వహించి కొత్త సకల చేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు.(NSD)

**J&K: REASI BUS TERROR ATTACK**: జమ్మూ కాశ్మీర్లోని రియాసీ జిల్లాలో జరిగిన ఉగ్రవాద దాడిలో బాధ్యులైన వారిని పట్టుకునేందుకు విస్తృతంగా గాలింపు జరుపుతున్నారు. 11 భద్రత సిబ్బంది బృందాలు ఈ గాలింపులు జరుపుతూ .. పోనీ త్రయాత్ ప్రాంతం మొత్తంలో దిగ్బంధనం చేసి గాలింపు జరుపుతున్నారు . జమ్మూ ,రాజోలి జిల్లాలో భద్రతా దళాలు అప్రమత్తత ప్రకటించాయని , ఉగ్రవాద దాడి అనంతరం తనిఖీలు ముమ్మరం చేస్తాయని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. ప్రియాత్ ప్రాంతాల్లో ఉగ్రవాదులు 53 మంది ప్రయాణికులను తీసుకువెళుతున్న యాత్రికుల బస్సుపై కాల్పులు జరపడంతో బస్సు డ్రైవర్

వాహనంపై అదుపు కోల్పోయి బస్సులో పడిపోయింది . ఈ ప్రమాదంలో 9మంది మరణించారు. 401 మంది గాయపడ్డారు . శివ కోడి ఆలయం నుంచి మాత వైష్ణో దేవి ఆలయానికి ఉగ్రవాదం జరిగింది. ఉత్తంపూర్ రియల్ రేంజ్ డీఐజీ పదార్థాలలో కొన్ని ఆధారాలు లభించాయని, నలుగురు ఉగ్రవాదులు ఈ దాడి జరిపినట్లు తెలుస్తోందని చెప్పారు. జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు సంస్థ విభాగానికి చెందిన బృందాలు ఘటన స్థలాన్ని సందర్శించారు. **(NSD)**

**UTTARAKHAND-CHAR DHAM YATRA**: ఉత్తరాఖండ్లో ప్రసిద్ధ చార్ దామ్ యాత్రకు ఈ ఏడాది అత్యంత అద్భుతమైన స్పందన లభస్తోంది . కేదా ర్ నా థ్, యమునోత్రి , గంగోత్రి ఆలయాల ద్వారాలను మే 10వ తేదీన.. బద్రీనాథ్ ధామ్ ఆలయాలను ద్వారాలను మే 12వ తేదీన తెరవగా.. హేమ కుండ సాహెబ్ ఆలయ ద్వారాలను మే 25 న భక్తుల సందర్శనార్థం తెరిచారు. అప్పటినుంచి కేవలం నెల రోజుల్లో 20 లక్షల మందికి పైగా భక్తులు చా ర్ దామ్ దర్శించినట్లు తెలుస్తోంది. కేదార్ నాథ్ కూడా ఐదు లక్షల మందికి పైగా భక్తులు ఇంతవరకు సందర్శించి దర్శనం చేసుకోగా గంగోత్రి యమునోత్రిలో ఉత్తర కాశీ జిల్లాలో ఏడు లక్షల ఇరవై వేల మంది దర్శనం చేసుకున్నారు. **(NSD)**

**TS GOVERNOR :** తెలంగాణ జార్ఖాండ్ గవర్న ర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు సిద్దిపేట జిల్లా ములుగులో జరిగిన కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థూల జాతీయోత్పత్తిగా ఎదిగేందుకు భారత్ కు పుష్కల అవకాశాలు ఉన్నాయని , ఇది వికసిత్ భారత్ ద్వారా సాధ్యం అవుతుందని, అందులో యువత ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. భారత స్థూల జాతీయోత్పత్తికి 18% పైగా వ్యవసాయమే ఆధారమైన నేపథ్యంలో మరింత వృద్ధిరేటుకై ప్రభుత్వం సహజ , సేంద్రియ వ్యవసాయానికి మరింత మద్దతునిస్తుందని తెలిపారు. వ్యవసాయంతోపాటు ఉద్యాన అటవీ రంగాలకు ప్రాధాన్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం

చేశారు. విద్యార్థులు విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని కష్టాలు ఎదురైతే విరామం ఇవ్వచ్చు కానీ వెనుక తిరిగొద్దని గవర్నర్ పిలుపునిచ్చారు. విద్యార్థులకు డిగ్రీలు బంగారు పతకాలను ప్రదానం చేశారు.**(PN)**

**MALAWI-VP-PLANE CRASH:** ఆఫ్రికా దేశమైనా మాలవిలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆ దేశ ఉపాధ్యక్షుడు మరణించారు . మల్లవి అధ్యక్షుడు లజరస్ చెక్ వేరా ఈ విషయం హెలికాప్టర్ ప్రమాదంలో ఒక్కరు కూడా సజీవంగా బయటపడలేదని చెప్పారు . వాతావరణం బాగాలేని సమయంలో అడవిలో ఈ విమానం కూలిపోయిందని, ఇది ఒక మహా విషాదమని.. ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో తెలియ జేశారు. ఉపాధ్యక్షుడు సోలోస్ చిలిమా మరో తొమ్మిది మందిని తీసుకు వెళుతున్న సేనిక విమానం .. నిన్న వాతావరణం బాగాలేని కారణంగా కిందకు దిగలేక రాజధానికి తిరిగి పడుతుండగా అడవిలో కూలిపోయింది. **(NSD)**

**ICC T20 :** ప్రపంచ కప్ క్రికెట్ పోటీలో ఈ రాత్రి 8 గంటలకు పాకిస్థాన్, కెనడాతో తలపడుతుంది. న్యూయార్క్ లోని నసావు కౌంటీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత కాలమానం ప్రకారం ఎనిమిది గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది ఈ టోర్నమెంట్లో పాకిస్తాన్ ఇంతవరకు ఒక్క విజయం కూడా సాధించలేదు. చిరకాల ప్రత్యర్థి భారత్ చేతిలోనూ అమెరికా చేతిలోనూ అంతకుముందు ఆడిన మ్యాచ్ లలో ఓడిపోయింది మరోపక్క కెనడా మాత్రం తన చివరి మ్యాచ్లో ఐర్లాండ్ ను 12 పరుగులతో ఓడించింది. **(NSD)**

**AMIT SHAH- CHARGE :** Amit Shah today assumed the charge of Union Minister for the Ministry of Home Affairs. He also took charge of the Ministry of Cooperation. Another leader Annpurna Devi assumed office of Minister of Women and Child Development. Cabinet Minister Kiren Rijiju today assumed charge of the Ministry of Minority Affairs in New Delhi. Addressing a press conference, Mr Rijiju noted that Prime Minister Narendra Modi's call of Sabka Saath - Sabka Vikas is vital to the functioning of the ministry. Replying to the allegations of persecution of minorities, the Minister said that the government treats every citizen equally and has always implemented schemes and policies that are inclusive.